లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవ్

జిల్లా వైద్య & ఆరోగ్య శాఖాధికారి

విశాలాంధ్ర-విజయనగరం: లింగ నిర్ధారణ పరీక్షలు జరిపోయే స్కానింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎం హెచ్ ఓ తెలిపారు. జిల్లా స్థాయి అడ్వజరి కమిటీ సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్. భాస్కరరావు వారి అధ్యక్షతన గురువారం గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం 1994 అమలుపై నియమించిన జిల్లా స్థాయి మరియు ఉప జిల్లాస్థాయి అడ్వయజరి కమిటీ సమావేశము నిర్వహించారు. గర్భస్థ పిండ పరిస్థితి, వ్యాధుల గుర్తింపు తదితర పరీక్షలకు వినియోగించవలసిన యంత్రాలను లింగ నిర్ధారణకు ఉపయోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వం నిర్దేశించిన చట్టాన్ని తప్పక అమలు చేస్తామని కమిటీ సభ్యులు చెప్పారు. ప్రోగ్రామ్ అధికారులకు స్కానింగ్ సెంటర్ లను విధిగా పర్యవేక్షించాలని, - అసిస్టెడ్ రీ ప్రొడక్టివ్ టెక్నాలజీ రేగులేషన్ చట్టం-2021, సరోగసి రేగులేషన్ చట్టం-2021 ప్రకారం జిల్లాలోని ఫెర్టిలిటీ కేంద్రాలు రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ డా.ఎస్. భాస్కర రావు గారు ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కోసం ఏఆర్టీ నేషనల్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించితిరి. ఏఆర్టీ క్లినిక్ లెవెల్-1 కు రూ.50,000, లెవెల్-2 క్లినిక్ కు రూ.2,00,000, ఏఆర్టీ బ్యాంక్ కు రూ.50,000, సరోగసి క్లినిక్ కు రూ.2,00,000 డిస్ట్రిక్ట్ అప్రోప్రియేట్ ఆధారిటీ పేరున జాతీయ బ్యాంకులలో డీడీ తీయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా టీకా నియంత్రణ అధికారి శ్రీమతి అచ్యుత కుమారి గారు , ఉప జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డా. ఎన్. సూర్యనారాయణ గారు, ప్రోగ్రామ్ అధికారి డా. రవి కుమార్ గారు, శ్రీమతి చిన్నతల్లి డెమో మరియు డెమో సెక్షన్ సభ్యులు పాల్గొన్నారు.

జీవో 22ను తక్షణమే రద్దు చేసి డిగ్రీ కాలేజీలను బతికించాలి

రాజా కాలేజ్ సిబ్బంది ఆందోళన

విశాలాంధ్ర-బొబ్బిలి: రాజా ఆర్ ఎస్ ఆర్ కె రంగారావు కళాశాల, బొబ్బిలి లో ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు ఉన్నత విద్య నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ సిపార్స్ మేరకు, ప్రభుత్వం వారు విడుదల చేసిన జి.ఓ 22, బోధన రుసుమల నిర్ణయానికి వ్యతిరేఖంగా శుక్రవారం రాజా కళాశాల యాజమాన్య ప్రతినిధి రావు, కళాశాల ప్రిన్సిపల్ చల్లా వీరేంద్ర కుమార్ తో పాటుగా కళాశాల టీచింగ్& నాన్ టీచింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలను ఎంతో ఉన్నతముగా పూర్తిస్థాయి సౌకర్యములతో, సీనియర్ స్టాఫ్ తో బొబ్బిలి పరిసర ప్రాంత విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే సదుద్దేశ్యంతో రాజా ఆఫ్ బొబ్బిలి సుజయ్ కృష్ణ రంగారావు నిర్వహిస్తున్నారని, కానీ గతంలో కంటే చాలా తక్కువ ఫీజులను నిర్ణయం చేసి, కళాశాలలను ఏ విధంగా నిర్వహించాలో ఏపీ హెచ్ ఈ ఆర్ఎంసి ఉన్నత విద్యాశాఖ తెలపాలని, అలాగే ఫీజును ఏ ప్రామాణికంగా నిర్ణయం చేశారో, ప్రస్తుత పరిస్థితులకు ఏ విధంగా ఫీజులు కళాశాల నిర్వహణకు సరిపోతాయో తెలియ చేయాలని వారు డిమాండ్ చేశారు. 60 సంవత్సములకు పైగా ఎన్నో వేల మందిని గొప్పగా తీర్చిన కళాశాల ఈ విధమైన ఫీజులతో నిర్వహించడం అసాధ్యం గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ ఫీజులు మరియు అన్ని విధములైన ఫీజులను ప్రభుత్వం వారు పెంచుకొంటూ పోతూ, కళాశాలల ఫీజులను ఏ విధముగా తగ్గించారని ప్రశ్నించారు. ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ఏపీలో ఉన్న అన్ని డిగ్రీ కళాశాల యాజమాన్యాల సహకారంతో తీవ్రంగా ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. వీనితో పాటుగా ఆన్ లైన్ అడ్మిషన్లను నిలిపివేయాలని, ఆఫ్ లైన్ అడ్మిషన్లను చేసుకొనే విధంగా మరియు 30 శాతం యాజమాన్య కోటాను కూడా లేకుండా పూర్తిగా అడ్మిషన్లను చేసుకొనే విధంగా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విధమైన ప్రభుత్వ వైఖరి డిగ్రీ కళాశాలల మనుగడకు పెద్ద చెంప పెట్టుగా అన్నారు. దీనికి సంబంధించిన అధికారులు వెంటనే డిగ్రీ కళాశాలలను బతికించే విధంగా తగు చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నలుగురు విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ లో చోటు

విశాలాంధ్ర-కొత్తవలస : మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన నలుగురు విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ లో సీటు వచ్చినట్లు ప్రిన్సిపాల్ పి శివప్రసాద్ తెలియజేశారు. ఇందులో మనోజ్ నూజివీడు కళాశాలలో సీటు సంపాదించుగా గంగున లక్ష్మీప్రసాద్, లంక నాగ సిద్దు పరభాను మనోజ్ గంతకూరు కార్తీక్ శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ లో సీట్ సంపాదించినట్లు ఆయన తెలిపారు. వీరిని ప్రిన్సిపాల్ అభినందించారు.

కామన్వెల్త్ లో అజయ్ బాబుకి స్వర్ణం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మండలంలోని కొండవెలగాడ గ్రామానికి చెందిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు వల్లూరు అజయ్ బాబు అరుదైన ఘనత సాధించింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న యూత్ కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీల్లో పాల్గొన్న అజయ్ బాబు విజేతగా నిలిచి, గోల్డ్ మెడల్ పొందింది. 81 కేజీల విభాగంలో ఈ ఘనత సాధించింది. అజయ్ బాబుకి కోచ్ గా వల్లూరు శ్రీనివాసరావు వ్యవహరించారు. గోల్డ్ మెడల్ సాధించిన విజేత అజయ్ బాబుని జడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, ఆర్టీసీ రీజనల్ చైర్ పర్సన్ గదల బంగారమ్మ, ఎంపీటీసీ మొయిద అక్కోజి తదితరులు అభినందించారు.

ఇంటింటికి బహుజన పార్టీ కార్యక్రమం

విశాలాంధ్ర-డెంకాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ తలపెట్టిన ఇంటి ఇంటికి బహుజన సమాజ్ పార్టీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలం ఆకులపేట గ్రామం దళితవాడ కాలనీలో డి.ఎస్.పి పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు ఎరుకొండ వెంకట్రావు ఇంటి ఇంటికి బహుజన సమాజ్ పార్టీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో వెంకట్రావు పార్టీ యొక్క విధివిధానాలను ఓటు హక్కు విలువలను ప్రజలకు వివరించి చైతన్యపరిచారు రానున్న కాలంలో దళిత బహుజనులు రాజకీయ చైతన్యం కలిగి ఉండి బహుజన సమాజ్ పార్టీ ద్వారా రాజ్యాధికారం సాధించుకోవాలని అప్పుడే విముక్తిల ము కాగలుగుతామని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ భోగాపురం మండల కన్వీనర్ చందా ల చిన్నారావు బహుజన నాయకులు ఎద్దుకృష్ణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అందరికీ ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్సీ పెనుమత్స

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులు అందరికీ అందాలని ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు వెల్లడించారు. నెల్లిమర్ల మండలం మొయిదలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కులమతాలు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులను గుర్తించి అందరికీ ధృవపత్రాలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, సౌత్ సెంట్రల్ రైల్వే సలహాసభ్యులు అంబళ్ల వైసిపి మండల కన్వీనర్ చనమల్లు వెంకటరమణ, నాయుడు, ఎంపీటీసి సభ్యులు పెనుమత్స సంతోష్ బాబు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచి అట్టాడ కృష్ణ, అట్టాడ కనకారావు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాలు

విశాలాంధ్ర-గజపతినగరం: నైపుణ్యాభివృద్ధి లో శిక్షణ పొందిన అభ్యర్థులకు శుక్రవారం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ధృవీకరణ పత్రాలు అందజేశారు. గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ధ్రువీకరణ పత్రాలు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు వచ్చిన అవకాశాలను అందిపుచ్చు కోవాలన్నారు నైపుణ్యం బట్టే వేతనాలు ఉంటాయని గ్రహించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు వైసీపీ నాయకులు బెల్లాన తినాధరావు కర్రి రాము నాయుడు బూడి వెంకట్రావు మండల సురేష్ కరణం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు .

పెరుగుతున్న అంతరాలు

ఆయన అక్కడ.. ఈయన ఇక్కడ

ఎస్‌కోటలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గాల మధ్య వార్

కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే

ఇందుకూరి రఘురాజు, ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-జామి: ఎస్‌కోట నియోజకవర్గంలోని వైసీపీలో తీవ్ర సంక్షోభం నెలకొంది. ఎవరు లేదన్నా ఇది పచ్చి నిజం. అధికార పార్టీలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుల మధ్య ఇప్పుడు వార్ తీవ్ర స్థాయికి చేరిందనేది వాస్తవం ఎన్నికల అనంతరం ఇరువురు ఎంతో సఖ్యతగా ఉన్నా రానురాను వీరి మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం ఇది చిలికి చిలికి గాలి వానగా మారిందని తెలుస్తోంది. ఇప్పటికే అనేకసార్లు ఎమ్మెల్యేపై అసమ్మతితో నియోజకవర్గంలోని పలు మండలాలనుంచి ముఖ్య నేతలు ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వైవి. సుబ్బారెడ్డి వద్దకు వెళ్ళిన సంగతి తెలిసిందే. ఇదంతా ఎవరి ప్రోద్బలంతో జరిగిందో నియోజకవర్గంలోని అందరికీ తెలిసిందే. అయినా ఎమ్మెల్సీ ఎక్కడా తన పాత్ర తెలియ జేయకుండా మౌనం వహించారు. కానీ ఇప్పుడు ఎమ్మెల్యేతోపాటు ఎమ్మెల్యే వర్గీయులపై కూడా ఎమ్మెల్సీ దృష్టి సారించారని తెలిసింది.

జామి మండలంలోని జెడి వలస, రామభద్రపుర అగ్రహారంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు జరిగాయి. అగ్రహారంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కడుబండి హాజరయ్యారు. అలాగే జెడివలస కార్యక్రమానికి ఎమ్మెల్సీ హాజరయ్యారు. రెండు గ్రామాల మధ్య దూరం కేవలం రెండు కిలోమీటర్లు మాత్రమే, అయితే అగ్రహారంలో ఎమ్మెల్యేకు స్థానిక మండల పార్టీ నేతలు స్వాగతం పలికారు. జెడి వలసలో ఎమ్మెల్సీకి పలుకరించే నేతే కరువయ్యారు. కేవలం అధికారులతో కలిసి సురక్ష కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇదే తరహాలో ఎస్‌కోట మండలంలోని ఆలుగుబిల్లి గ్రామంలో ఉదయం ఎమ్మెల్సీ రఘురాజు కార్యక్రమంలో పాల్గొంటే సాయంత్రం ఎమ్మెల్యే హాజరుకావడంతో నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటు న్నాయి. కీలకమైన ఇద్దరి నేతల మధ్య తీవ్ర స్థాయిలో వార్ నడుస్తుండడంతో ఇది పార్టీకి తీరని నష్టం కలిగిస్తుందని పార్టీ సీనియర్ నేతలే చెబుతున్నారు. అధిష్టానం పలుమార్లు వీరి మధ్య చర్చలు జరిపించినా ఫలితం లేకపోయిందని ఆవేదన చెందుతున్నారు. ఇదే కొనసాగితే రానున్న ఎన్నికలలో ఎస్‌కోట టీడీపీ పరమవుతుందని, ఇందులో ఎటువంటి అనుమానం లేదని పలువురు నేతలు వాఖ్యానిస్తున్నారు.

క్వీన్స్ ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో ఉచిత సంతాన సాఫల్య శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో ప్రముఖ ఆసుపత్రిగా పేరుగాంచిన క్వీన్స్ ఎన్.ఆర్.ఐ. ఆసుపత్రిలో శుక్రవారం ఉచిత సంతాన సాఫల్య శిబిరం ప్రముఖ వైద్య నిపుణులు డా.ఎన్.జ్యోత్స్న ,డా.ప్రసన్న లక్ష్మీ అధ్వర్యంలో ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించారు. దినీలో సుమారు 80మంది వరకు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల డైరెక్టర్ డి.రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఈ ఆసుపత్రి ద్వారా అనేక ఉచిత వైద్య శిబిరాలు న్ను నిర్వహించడం జరిగిందన్నారు. పేదవారు సైతం ఆత్యధునికతో కూడిన పరికరాలతో వైద్యం అందిస్తున్నామన్నారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో మా ఆసుపత్రుల ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నా మన్నారు. అతి తక్కువ ఖర్చుతో ఉత్తమ వైద్యం అందించేందుకే క్వీన్స్ ఎన్.ఆర్.ఐ. ఆసుపత్రి స్థాపించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ ఆసుపత్రిలో నిష్ణాతులైన వైద్యులతో మెరుగైన సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఏఒ.మధు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీతం కళాశాల లో ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సీతం కళాశాల లో 1600 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు డిజిటల్ బోధనా పద్ధతుల్లో శిక్షణ పొందుతున్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌లు మరియు ఆండ్రాయిడ్ బాక్స్ మద్దతుతో కొత్త బోధనా వద్ధతులను అవలంబించడంపై శిక్షణ అందించబడింది. విజయనగరం జిల్లా మరియు మన్యం జిల్లా యంత్రాంగం ఉపాధ్యాయులకు కొత్త బోధనా పద్ధతుల్లో శిక్షణ ఇవ్వడానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఉపాధ్యాయులు రెండు వారాల్లో మెళకువలు నేర్చుకోవాలి.

డిజిటల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఎనేబుల్డ్ టీచింగ్ అండ్ లెర్నింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం క్రింద, ఉపాధ్యాయులు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐ. ఎఫ్. పి) మద్దతుతో కొత్త బోధనా పద్ధతులను అవలంబించాలి, వీటిని దశలవారీగా అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తున్నారు. విజయనగరం కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మరియు జిల్లా విద్యాశాఖాధికారి డి.లింగేశ్వర రెడ్డి,విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఐ. ఎఫ్. పి.లు ఉపాధ్యాయులు పాఠాలను వివరించేటప్పుడు వీడియోలు, చిత్రాలు, గ్రాఫ్‌లు మరియు ఇతరములను ఉపయోగించుకునేలా చేస్తాయి. దృశ్య ప్రభావం పాఠాలపై మంచి అవగాహనను కలిగిస్తుంది. అందుకే జులై 16 వరకు సీతం కళాశాల లో జరిగే శిక్షణా కార్యక్రమానికి ఉపాధ్యాయులందరూ హాజరుకావాలని కోరుతున్నాం" అని శ్రీ లింగేశ్వర రెడ్డి తెలిపారు. సీతం కళాశాల లో జరిగే శిక్షణా కార్యక్రమానికి కోర్సు ఇంచార్జ్ గా గజపతినగరం రెండవ మండల విద్యాధికారి సాయి చక్రధర్ భాధ్యత తీసుకోవడం జరిగింది. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు సాంకేతికతను బోధించడానికి సీతంలోని ఉత్తమ అధ్యాపకులు తమ సహాయ సహకారాలను అందిస్తున్నారని అన్నారు.

చిన్న శ్రీనుని పరామర్శించిన విజయసాయిరెడ్డి, ఎస్పీ తదితరులు

విశాలాంధ్ర-విజయనగరం : జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ను పలువురు వైసిపి నేతలు, అధికారులు పరామర్శించారు. జెడ్పి చైర్మన్ తండ్రి నరసింగరావు మృతి పట్ల వారు సంతాపం తెలియ జేసారు. శనివారం రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి, జిల్లా ఎస్పీ దీపిక , శాసనమండలి సభ్యురాలు వరదు కళ్యాణి, ఈ ప్రగతి చైర్మన్ రాష్ట్ర జిసిఎస్ ఇంచార్జ్ హర్షవర్ధన్ రెడ్డి ,శాసన మండలి సభ్యులు కుంభా రవిబాబు విజయసాయిరెడ్డి నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. చిన్న శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

Roc.No.15/2021/E1, Dt. 14-07-2023

BOBBILI MUNICIPALITY
e.PROCUREMENT TENDER NOTICE

Sl. No.	Nit No.	No of works	Estimated cost
1.	07/2023-24/DyEE/-30, dt.14.07.2023	30	Rs.91.12 lakhs

Bid Document Downloading Start Date : 15.07.2023 at 11.00 AM
Bid Document Downloading End Date : 24.07.2023 at 11.00 AM
Last Date & Time for receipt of Bids : 24.07.2023 at 03.00 PM
Technical Bid opening Date : 24.07.2023 at 04.00 PM
Note: Other details please read e.procurement market plan
https://tender.apeprocurement.gov.in

Commissioner,
Bobbili Municipality.

పార్వతీపురం మన్యం

ఒంగోలు ట్రిపుల్ ఐటీకీ ఎంపికైన జోగమ్మపేట కెజిబివి విద్యార్థినీ యోగ్యశ్రీ

విశాలాంధ్ర-సీతానగరం: రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటి) ఆధ్వర్యాన నిర్వహించే ట్రిపుల్ ఐటీకు మండలం లోని జోగమ్మపేట కెజిబివి విద్యార్థినీ బురిడి యోగ్యశ్రీ ఎంపికైనట్లు స్పెషల్ ఆఫీసర్ జొన్నాడ సంధ్యారాణి తెలిపారు. మార్చినెలలో జరిగిన పదోతరగతి పరీక్షలో బురిడి యోగ్యశ్రీ 573 మార్కులు సాధించిన సంగతి తెలిసిందే. జిల్లా స్థాయిలో జరిగిన ఆణిముత్యంలో 50వేల రూపాయల నగదును ప్రశంసాపత్రాలను జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, ఎమ్మెల్యే జోగారావు, మన్యం జిల్లా విద్యాశాఖాదికారి ప్రేమ్ కుమార్ ల చేతులమీదుగా మండల, స్కూలుస్థాయిలో కూడా ఆమె ప్రశంసలు అందుకున్నారు.బగ్గందొరవలస గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబం బురిడి తేజోవతి, త్రినాధరావుల పెద్దకుమార్తె యోగ్యశ్రీ చిన్నపుడు నుండి క్రమశిక్షణతో చదవడం, కెజిబివిలో స్పెషల్ ఆఫీసర్ హరిత,ఉపాధ్యాయసిబ్బంది శైలజ,భవానీ, సుజాత తదితరుల పర్యవేక్షణలో చదవడంవల్ల మంచి మార్కులు వచ్చాయని తల్లిదండ్రులు తెలిపారు. తమ రెండోఅమ్మాయి కూడా జోగమ్మపేట కెజిబివిలో 9వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ఒంగోలు ట్రిపుల్ ఐటీ కు ఎంపికైన యోగ్యశ్రీను స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, కెజిబివి ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులతోపాటు బగ్గందొరవలస గ్రామపెద్దలు అభినందించారు. యోగ్యశ్రీ పాటశాల తరపున మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగిన విజ్ఞాన మేళాలో, పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని మంచి విద్యార్థిగా నిలిచినట్లు పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు శైలజా తెలిపారు.

హెల్త్ అలవెన్స్ ఇవ్వకపోతే విధులను బహిష్కరిస్తాం..

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: కార్మికులకు రావలసిన అలవెన్సులు చెల్లించక పోతే విధులకు వెళ్లడం జరగదని మున్సిపల్ కార్మికులు హెచ్చరించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం సానిటరీ ఇన్స్పెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గత 4 నెలలుగా తలవిన్సులు బకాయి రావలసి వుందనికానీ కమిషనర్ ఇస్తానని మీ అకౌంట్ లో జమ చేస్తామని చెప్తూ మభ్య పెడుతున్నారన్నారు.ఈ శనివారం లోపు పడకపోతే మీమంత విధులకు గైర్హాజరవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులురవి సింహాచలం, మల్లేశ్, నిర్మలా,సత్తి రాజు, శివ శంకర్ రావు సంతు.రాజేష్, పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టుకున్న పట్టివేత : కేసు నమోదు

విశాలాంధ్ర-కురుపాం: అక్రమంగా కురుపాం నుంచి ఒరిస్సా కు రెండు ఆటో లలో తరలిస్తున్న రెండు టన్నుల పిడిఎస్ బియ్యాన్ని శ్రీకాకుళం విజిలెన్స్ ఎస్ ఐ రామారావు ఆధ్వర్యంలో బృందం స్వాధీనం చేసుకుంది. సివిల్ సప్లయ్ డి.టి సాంబమూర్తి ,విఆర్వో మహేంద్ర లకు స్వాధీనం చేసుకున్న రెండు టన్నుల బియ్యం అప్పగించారు. కురుపాం లో ఓ రేషన్ దుఖానం నుంచి 12.90క్వింటాలు సేకరించిన ట్లు గుర్తించి కురుపాం కి చెందిన ఇద్దరు వ్యక్తులు పై 6ఏకేసు నమోదు చేసినట్లు తహశీల్దార్ రమేష్ కుమార్ తెలిపారు.

ఆగస్టు 15 లోగా ఆరోగ్య కేంద్రాలను అప్పజెప్పాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటరులను వచ్చేనెల 15లోగా పూర్తిచేసి అప్పగించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి అన్నారు. ప్రాధాన్యతా భవనాలు, ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్, ఎన్‌సిడి-సిడి సర్వే, జగనన్న విద్యా కానుక కిట్ ల పంపిణీ, నాడు నేడు, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను ఆయా లక్ష్యాలను పదిరోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థుల అందరికీ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలోని పాటశాలల్లోని, అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు ప్రత్యేక దృష్టితో బరువు తక్కువ ఉన్న, రక్తలేమి కేసులను గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలో జేసీ ఆర్. గోవింద రావు, పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు సి.విష్ణు చరణ్ , కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా, బగాది జగన్నాథరావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ్ కుమార్, జిల్లా ఐసిడిఎస్ పిఓ కేతిరెడ్డి విజయగౌరీ, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి ఎస్.వేంకటేశ్వరరావు, ముఖ్య ప్రణాళికా అధికారి పి. వీరరాజు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జేసీ, ఐటీడీఏ పీఓ, తదితరులు

రామమందిరానికి టైల్స్ విరాళంగా అందించిన పానీపూరి శివ

విశాలాంధ్ర-పార్వతీపురం: మండలంలోని నరిసిపురం దగ్గర వెంకటరాయుడు పేట గ్రామంలో నిర్మిస్తున్న రామమందిరానికి సీతానగరం మండలంలోని చెల్లంనాయుడువలస గ్రామానికి చెందిన పానీపూరి శివ(తెంటు శివ)దంపతులు 40వేల రూపాయల విలువచేసే టైల్స్ ను ఎమ్మెల్యే జోగారావు, పార్వతీపురం, బొబ్బిలి టిడిపి నియోజకవర్గ ఇంచార్జిలు బొబ్బిలి చిరంజీవులు, బేబీనాయనలచే గ్రామస్తులకు అందజేసారు. తనతోపాటు దాసరి అప్పలనాయుడు, తెంటు సింహాచలం-లక్ష్మి, టి శివ,టి వెంకటరమణ, కె అప్పలఅప్పలసమ్మ, కె అప్పలనాయుడు,అనిల్ అనిల్ ,నందెమ్మ,మరడాన రామకృష్ణ దంపతులు నగేష్ దంపతులు, గోపాల్ దంపతుల సహాయం అందించారని తెలిపారు. తమగ్రామ రామ మందిరానికి టైల్స్ అందించిన శివ, అతని బంధువులయిన చెల్లం నాయుడువలస గ్రామస్తులను అభినందించారు.

పార్వతీపురంలో పెరుగుతున్న కళ్ళకలక వైరస్

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం పట్టణం, పరిసర ప్రాంతాలలో పలువురికి "వైరస్ కళ్ళకలక" సోకుతుందని ప్రముఖ సీనియర్ నేత్ర వైద్యులు డా. యాళ్ళ వివేక్ తెలి పారు. ఈ వ్యాధి వర్షాకాలంలో వైరస్ క్రిములు వలన సోకుతుందని, ఈ వ్యాధితో రోజూ 20.మంది వరకు రోగులు వస్తున్నారని తెలిపారు. ఈ కళ్ళకలక లక్షణాలను వివరిస్తూ కళ్ళు ఎర్రబడటం, నీరు కారడం, దురద పెట్టుట, కళ్ళు అంటుట కూడా జరుగుతుందని చెప్పారు. సామాన్యంగా ఈ కళ్ళకలక 4-5 రోజుల్లో తగ్గిపోతుందని అయినప్పటికీ యాంటీ బయోటిక్ డ్రాప్స్, ఆయింట్మెంట్ వాడాలని సూచించారు. అరుదుగా కళ్ళకలక కార్నియా పొరకు ప్రాకి "కెరటైటిస్" వస్తుందని, ఈ కెరటైటిస్ కంటి చూపుకు ప్రమాదం అని హెచ్చరించారు. వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని వివరించారు.

ఈవియం గొడౌన్ ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీలు



విశాలాంధ్ర-పార్వతీపురం: ఈవియంలను భద్రపరిచిన గొడౌన్ ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ లు శుక్రవారం పరిశీలించారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల ను దృష్టిలో పెట్టుకుని, ఈవియం యంత్రాల స్థితిని పరిశీలించారు. గొడౌన్ దగ్గర పోలీసు బందోబస్తును, పరిసరాలను, గొడౌన్ లోపల సీలింగ్, గోడలను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన జిల్లాలో త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జేసీ ఆర్. గోవిందరావు,జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, రెవిన్యూ డివిజనల్ అధికారి ఎస్. హేమలత, తహసీల్దార్ శివన్నారాయణ, జిల్లా అటవీశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ...పలువురికి గాయాలు

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం మండల కేంద్రానికి కొద్ది దూరం గురువారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో రిజర్వు మామిడి చెట్టు డౌన్ లో ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్ లు బలంగా ఢీకొన్నాయి...క్షతగాత్రులను కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం లో ప్రాథమిక చికిత్స అందించీ మెరుగైన వైద్యం కోసం పార్వతీ పురం జిల్లా ఆసుపత్రికి తరలించారు.. కురుపాం పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు నిర్వహిస్తున్నారు.కురుపాం కి చెందిన ఎ.రోహిత్ , కోమల్ సాయి ,ఇందిరా నగర్ కి చెందిన సతీష్ ,గొయ్యి పాక కి చెందిన యాకోబు లు ప్రమాదంలో గాయాలపాలైనట్లు గుర్తించారు.

ప్రజలంతా 11 రకాల సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-మక్కువ : మండలంలోమార్కొండు పుట్టి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో నేడు జగనన్న సురక్ష కార్యక్రమానికి విచ్చేసిన మక్కువ జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాయకులంతా ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు గత కొద్దిరోజులుగా మక్కువ మండలంలో ఉన్న పలు పంచాయతీలు సుమారుగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసాము కనుక ప్రజలందరూ ఈ 11 రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల స్థాయి అధికారులు వైయస్సార్ సిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయురాలిని వేధించిన యువకుడు

ఎనిమిది సెక్షన్లలో నిందితుడిపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు



విశాలాంధ్ర-కురుపాం: గిరిజన ఉపాధ్యాయరాలిని ప్రేమ పేరుతో వేదించిన యువకుని పై ఎనిమిది సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ సిహెచ్. ప్రసాద్ తెలిపారు. గుమ్మ లక్ష్మీపురం మండలం లో ఓ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల వ్యాయమ ఉపాధ్యా యరాలిగా పనిచేస్తూ డిప్యూటీ వార్డెన్ గా పనిచేస్తున్న మహిళ నేరుగా పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు మేరకు పాలకొండ డిఎస్పీ క్రిష్ణారావు, ఎల్విన్పేట సిఐ సత్యనారాయణ సమగ్రమైన ధర్యాప్తు శుక్రవారం నిర్వహించారు. అనంతరం నిందితుడు కొనిస అభిషేక్ ను అదుపులోకి తీసుకుని పలు సెక్షన్లతో కేసు నమోదు చేశారు.

బియ్యం ధరల నియంత్రణకు చర్యలు: జేసీ



విశాలాంధ్ర-పార్వతీపురం : బియ్యం ధరల నియంత్రణకు చర్యలు చేపట్టడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బియ్యం, కంది పప్పు ధరల నియంత్రణ చర్యలపై శుక్రవారం మిల్లర్లతో చర్చించారు. బియ్యం, కంది పప్పు ధరల నియంత్రణలో మిల్లర్లు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ మేరకు రైతు బజారులలో బి.పి.టి గ్రేడ్ -1 రకం బియ్యం కిలో రూ.48 లకు, కంది పప్పు గ్రేడ్ -1 రకం రూ.137 లకు విక్రయించుటకు నిర్ణయించారు. బయట ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో ఆర్.జి.ఎల్ గ్రేడ్ -1 రకం బియ్యం రూ.38 లకు విక్రయించుటకు నిర్ణయించారు. పార్వతీపురం మెయిన్ రోడ్డులో కన్యకాపరమేశ్వరి దేవాలయానికి ఎదురుగా, పాలకొండలో రాజాం రోడ్డులో శ్రీ బాలాజీ మోడర్న్ రైస్ మిల్, సత్యనారాయణ రైస్ మిల్, సీతంపేట రోడ్డులో శ్రీ అప్పన్న మోడర్న్ రైస్ మిల్., సాలూరులో చిన బజారులో ఎం. వెంకట రావు షాప్ దగ్గరలో, నెయ్యల వీధిలో పశువుల ఆసుపత్రి ప్రక్కన విక్రయాలకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ధరల నియంత్రణకు తోడ్పాటును అందిస్తూ ముందుకు వచ్చిన రైస్ మిల్లర్లకు ఆయన అభినందించారు.

ఎస్టీ వసతిగృహానికి ప్రహారీ గోడ నిర్మించాల్సిందే...!

- దేవీకూడలిలో రోడ్డుపై విద్యార్థినిలు, ఎస్ఎఫ్ఐ నాయకులు భైఠాయింపు, ఉద్రిక్తత

- ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టు - అక్రమ అరెస్టులను ఖండించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామ్మోహన్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోటలోని ఎస్టీ వసతిగృహానికి ప్రహారీగోడ నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో విద్యార్థినిలు విశాఖ-అరకు ప్రధాన రహదారిపై స్థానిక దేవి జంక్షన్ వద్ద శుక్రవారం చేపట్టిన బైటాయింపు, ఆందోళన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తత పరిస్థితికి దారితీసింది. ఈ సందర్భంగా పోలీసులకు, ఎస్.ఎఫ్.ఐ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో నాయకులను అరెస్టు చేసి స్టేషనుకి తరలించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఎస్.కోట మండల కేంద్రంలో ఉన్న ఎస్టీ బాలికల హాస్టల్ నిర్మించి 5 ఏళ్లు పూర్తవుతున్నా నేటికీ ప్రహారీ గోడ కట్టించకుండా ప్రభుత్వం, అధికారులు పబ్బం గడుపునే పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. దీనివలన హాస్టల్ అమ్మాయిలపై రాత్రి సమయాల్లో అబ్బాయిలు వచ్చి ఇబ్బందులు పెట్టే పరిస్థితి నెలకుందన్నారు. అమ్మాయిలు భయాందోళనలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అమ్మాయిలకు రక్షణ కల్పించాలని, వెంటనే హాస్టల్ కి ప్రహారీ గోడ కట్టాలని, గేట్ సదుపాయం కూడా కల్పించాలని, పర్మినెంట్ వాచ్ మెన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థినిలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం దిగ్బంధిస్తామని హెచ్చరించారు. అదే విధంగా హాస్టల్లో విద్యార్థినుల సంఖ్య పెరిగిందని, అయినా వారికి సరిపడా బాత్ రూములు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. కాబట్టి విద్యార్థినిలకు సరిపడా బాత్ రూముల సంఖ్య పెంచాలని, అదే విధంగా హాస్టల్లో చేరేవారి అమ్మాయిల సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని, దానికి అనుగుణంగా అదనపు గదులు నిర్మించాలని, పౌష్టికాహారం పెంచాలని, మెస్ చార్జీలు పెంచాలని కోరారు. ఎన్నో దఫాలుగా హాస్టల్ కి వసతుల కోసం ఆందోళన చేస్తే స్పందించలేని అధికారులు ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.చిన్నబాబు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.హర్ష, మండల కార్యదర్శి కే.రమేష్, మండల ఉపాధ్యక్షులు రాముని ఈద్బి అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇదిలావుండగా ఎస్.ఎఫ్.ఐ నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ వసతిగృహ విద్యార్థులు ఎస్.కోట పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కారం చెయ్యకుండా అరెస్టులు చేయడం అంటే ఇంత కన్నా దౌర్భాగ్యం ఏం లేదని, ఈ ప్రభుత్వం ప్రశ్నించే హక్కు, సమస్యలు చెప్పుకునే హక్కులను పూర్తిగా హరిస్తుందని ఇది తగదన్నారు. తక్షణమే అధికారులు స్పందించి హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధం అవుతామని, దీనికి జిల్లా యంత్రాంగం భాద్యత వహించాలని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్వో డి.శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా గర్ల్స్ కో కన్వీనర్ ఎస్.లావణ్య, జిల్లా కమిటీ సభ్యులు కళ్యాణి, మండల నాయకులు రవి, రిషి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన

విశాలాంధ్ర-సీతానగరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయమయిన జగనన్న సురక్ష ప్రజలకు సహాయం చేయడానికి ప్రతి గడపకు చేరుకోవడం ద్వారా పాలనలో విప్లవాత్మక మార్పు లకు నాంది పలుకుతుందని ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ వర్మలు తెలిపారు.శుక్రవారం మండలంలోని పెదబోగిలి-1,2 సచివాలయం ఉద్యోగులకు, వాలంటీర్లకు అవగాహన కల్పించారు.ప్రజలకు అవసరమైన పథకాలు లేదా సర్టిఫికేట్‌లకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించడానికి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వేను నిర్వహిస్తోం దన్నారు. పథకాలు లేదా సర్టిఫికేట్‌లకు సంబంధించిన ఏవైనా సమస్యల కోసం ప్రజలు 1902 ప్రత్యేక హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవచ్చన్నారు. సత్వర సేవలను అందించి ప్రజల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో సీఎం జగన్ జగనన్న సురక్ష పెట్టారని చెప్పారు. ఈనెల 21న జగనన్న సురక్ష కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేరేజమ్మ, ఈఓ వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్ఓ స్టూడెంట్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-బెలగాం : పిడిఎస్ఓ ఉద్యమ కార్యచరణలో భాగంగా ఉత్తరాంధ్ర విద్యార్థుల సదస్సు, రాయలసీమ విద్యార్థుల సదస్సులను నిర్వహించింది. ఈ రెండు సదస్సులను పురస్కరించుకొని తీసుకువచ్చిన ప్రత్యేక "స్టూడెంట్" సంచికను శుక్రవారం స్థానిక భాస్కర్ స్కూల్లో నిర్వహించారు. ఈ సంచికను ప్రజా కళాకారుల సమాఖ్య నాయకులు ప్రజా రచయిత రౌతు వాసుదేవరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిడిఎస్ఓను గత కొంతకాలంగా చూస్తున్నానని ఉద్యమాలలో బలమైన మార్పును పిడిఎస్ఓ కోరుకుంటున్నదని కొనియాడారు. నేను కూడా విద్యార్థిగా ఉన్నప్పుడు విద్యార్థి ఉద్యమాలలో పాల్గొన్నానని ఉద్యోగం వచ్చిన తర్వాత కూడా పోరాటాలు విడవలేదని, అలాగే విద్యార్థులు కూడా చదువుతోపాటు ఉద్యమాలలో పాల్గొనాలని అప్పుడే విద్యార్థులు చదువులో సమస్యలతో పాటు వ్యక్తిగత జీవితంలో సమస్యలను కూడా ఎదుర్కోగలుగుతారని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పుస్తక పరిచయకర్తగా వచ్చిన పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. భాస్కర రావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఎన్నో నదులున్నా వాటికి ఆనకట్టలు కట్టకుండా వదిలేయడం వలన సంవత్సరానికి కొన్ని వేల టీఎంసీల నీరు సముద్రంలో వృధాగా కలిసిపోతుందని అదే ఆనకట్టలు నిర్మిస్తే ఈ ప్రాంతంలో సంవత్సరానికి మూడు పంటలు పండించవచ్చని తద్వారా మూసేసిన షుగర్, జ్యూట్ ఫ్యాక్టరీలను తెరిపించవచ్చని అలాగే ఇంకా అనేక వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించవచ్చని కానీ ఆ పనిని చేయడానికి ఏ ప్రభుత్వాలు కూడా సిద్ధంగా లేవని వాళ్లకు కేవలం ఎలక్షన్ల టైంలో ఓట్లు తప్పితే మరింకేమీ పట్టట్లేదని ప్రభుత్వాలను విమర్శించారు. అలాగే రాయలసీమలో ఎటు చూసుకున్నా కరువు తాండవిస్తా ఉంటుందని అక్కడి ప్రజలు ఉపాధి లేక ఊర్లకు ఊర్లు పొరుగు రాష్ట్రాలకు వెళ్లి బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ పరిస్థితుల్లో మార్పు రావడానికి ఇలాంటి పుస్తకాలు ఎంతో తోడ్పడతాయని కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఈ ప్రత్యేక స్టూడెంట్స్ సంచికను చదివి చైతన్యవంతులై పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షులు కె. సోమేష్ నాయకులు రాఘవ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నిత్యవసర సరుకులైన టమాట, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి ధరలు తగ్గించేందుకు తగు చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా నాయకులు వంగల దాలి నాయుడు, అన్నాబత్తుల దుర్గాప్రసాద్, కర్రి మణి, కొల్లి వెంకటరావు, ఎస్. సంతు, కె. నాని తదితరులు పెరిగిన నిత్యావసర సరుకులు ధరలు తగ్గించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర సరుకులు ధరలు పెరిగి సామాన్యుడిని భయపెడుతున్నాయన్నారు. వాటితోపాటు గత కొద్ది రోజులుగా టమాట, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి, ఎండుమిర్చి తదితర వాటి ధరలు పెరిగి సామాన్యుడు బ్రతకలేని విధంగా ఆర్థిక అవస్థలకు గురి చేస్తున్నాయన్నారు. తక్షణమే ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరారు. ధరల దరువుకు, సామాన్యుడు బతుకు బరువై విలవిలలాడుతుంటే సంబంధిత పాల కుల్లో, అధికారుల్లో చలనం లేదన్నారు. ప్రస్తుతం కందిపప్పు కిలో రూ .150 రూపాయలు పలుకుతుందన్నారు. అలాగే పెసరపప్పు కూడా కిలో రూ.110లు, ఇలా సెనగ, ఉలవ పప్పులు శెనగ గుడ్లు తదితర నిత్యవసరాల ధరలు పెరిగి ప్రజలను ఆర్థిక ఇబ్బందులు గురిచేస్తున్నాయన్నారు. వీటికి తోడుగా ఇప్పుడు అల్లం కిలో 250 రూపాయలు, పచ్చిమిర్చి కిలో 150 రూపాయలు, వెల్లుల్లి కిలో 140 రూపాయలు, టమాటో కిలో రూ.140, ఎండుమిర్చి కిలో రూ.400లు ధరలు పెరిగి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయన్నారు. తక్షణ మే సంబంధిత అధికారులు పాలకులు స్పందించి ధరలు నియంత్ర ణకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ధరలు పెరిగిన సరుకులను సబ్సిడీ ధరలకు రైతు బజార్లో ప్రభుత్వమే అమ్మకాలు చేయాలని కోరారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.

డైట్ బిల్లులు చెల్లించాలి

విశాలాంధ్ర-బెలగాం : గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు, కళాశాల వసతి గృహాలకు గత విద్యా సంవత్సరం గాను చెల్లించాల్సిన "డైట్" బిల్లులను తక్షణమే చెల్లించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం బిల్లులు ఇప్పటివరకు చెల్లించకపోవడంతో విద్యార్థులకు పెట్టే "మెనూ" పై తీవ్రమైన ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వీడాలని, విపరీతంగా పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల దృష్ట్యా సబ్సిడీ పై నిత్యావసర సరుకులను ప్రజలకు అందివ్వాలని కోరారు.

ఈవియం గొడౌన్ ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఈవియం లను భద్రపరిచిన గొడౌన్ ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ శుక్రవారం పరిశీలించారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల ను దృష్టిలో పెట్టుకుని, ఈవియం యంత్రాల స్థితి ని పరిశీలించారు. గొడౌన్ దగ్గర పోలీసు బందోబస్త్ ను, పరిసరాలను, గొడౌన్ లోపల సీలింగ్, గోడలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన జిల్లాలో త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలను పగడ్బ%శీ%దీగా నిర్వహించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు రాకూడదని ముందుగానే ఈవియం యంత్రాలను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు,జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, రెవిన్యూ డివిజన్ అధికారి ఎస్. హేమలత, తహసీల్దార్ శివన్నారాయణ, జిల్లా అటవీశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

అంతర పంటల ద్వారా అధిక లాభాలు

వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట: ఒక పంట పండించే కంటే అంతర పంటలు వేసుకుంటే అదే పెట్టుబడితో అదే విస్తీర్ణంలోరెండు పంటల ద్వారా అధిక లాభాలార్జించవచ్చునని వ్యవసాయాధికారి కే తిరుపతి రావు అన్నారు. అంతర పంటల ద్వారా స్థిరమైన మైన నమ్మకమైన ఆదాయం వస్తుందని కాబట్టి రైతులు అంతర పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ అధికారి అన్నారు.కేసలి కోటికి పెంట అమ్మ వలస గ్రామాలలో పంటలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. ఏకపంట విధానం విపరీత వాతావరణ పరిస్థితులను తట్టుకోలేదని అదే బహులా లేదా అంతర పంటల విధానం పాటిస్తే ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని ఆదాయం వచ్చే అవకాశం ఉందని అన్నారు అంతేకాకుండా అంతర పంటల వలన వచ్చే అనేక ప్రయోజనాలను రైతులకు వివరించారు

1. స్థిరమైన నమ్మకమైన దిగుబడులు, 2. అదనపు ఆదాయం సముపార్జన, 3. వాతావరణ వైపరీత్యాలను తట్టుకోవడం, 4. ఎరువులు మరియు నీరు సూర్య రశ్మి సమర్థవంతమైన వినియోగంల్లో5. తక్కువ భూభాగంలో ఎక్కువ ఆదాయం, 6. భూమిని పూర్తిగా కప్పి ఉంచడం వలన మట్టి సంరక్షణ మరియు నీటి సంరక్షణ, 6. వాన పాములు వృద్ధి, 7. అపరాలతో అంతర పంటల వలన సింబయాటిక్ ఎఫెక్ట్ వలన అదనపు పోషకాల లబ్ధి, 8. మిత్ర పురుగుల సంరక్షణ, 9. చీడపీడల నుండి సంరక్షణ వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని కాబట్టి రైతులు పత్తి మరియు మొక్కజొన్నలో అపరాలు చిరుధాన్యాలు వంటి అంతర పంటలను వేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో విఏఏ లు రాకేష్ కుమార్ మోహన్ కృష్ణ ప్రకృతి సేద్య ప్రతినిధులు యశోదమ్మ బాలకృష్ణ మరియు విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

వైసిపితోనే గ్రామాలు అభివృద్ధి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: గ్రామాల అభివృద్ధికి వైసిపి పెద్దపీట చేస్తున్నట్లు ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు వెల్లడించారు. నెల్లిమర్ల మండలం మొయిదలో సీసీ రహదారి, డ్రైయినేజీ పనులకు ఎమ్మెల్సీ సురేష్ బాబు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయాలు, వెల్నెస్ సెంటర్, రైతుభరోసా కేంద్రాల నిర్మాణాలకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసి సంతోష్ బాబు, సర్పంచి అట్టాడ కృష్ణ పాల్గొన్నారు.

చిరంజీవులు పుట్టినరోజుకు తరలిరండి

విశాలాంధ్ర-సీతానగరం: పార్వతీపురం టీడీపి నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు పుట్టినరోజు వేడుకలు పార్వతీపురం మండలంలోని కృష్ణపల్లి గ్రామంలో శనివారం జరుగుతాయని మండల టీడిపి అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు, రౌతువేణు గోపాలనాయుడులు తెలిపారు. మండలంలోని టీడీపీ ప్రజా ప్రతినిదులు,నాయకులు,అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఈనెల 21 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం

- ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలి

- జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఈ నెల 21 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. నెల రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించిన అనంతరం, అత్యంత ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని కోరారు. ఎన్.కోట, ఎల్.కోట బూత్ స్థాయి అధికారులకు ఇంటింటి సర్వే పై ఎస్‌కోట ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీ మయూర్ అశోక్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాల్లో ఎక్కడా తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. ఫోటోల డూప్లికేషన్ లాంటి పొరపాట్లను గుర్తించి సరిచేయాలన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఒక కుటుంబం ఓట్లు ఒకే పోలింగ్ స్టేషన్లో ఉండేలా చూడాలని ఆదేశించారు. అలాగే అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని, ముఖ్యంగా యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలని జెసి సూచించారు. కార్యక్రమంలో ఎస్.కోట ఇఆర్ఓ బి.సుదర్శనదొర, తహశిల్దార్ డి.శ్రీనివాసరావు, ఎంపిడిఓ శేషుబాబు, ఎల్.కోట తహశిల్దార్ ఆదిబాబు, ఎలక్షన్ డిటిలు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

'గొంప క్రిష్ణ విద్యా సంకల్పం' అనే బ్రోచర్లను విడుదల చేసిన టీడీపీ రాష్ట్ర నాయకులు..

పరీక్షలో 175 మంది విజేతలను ఎంపిక చేస్తాం

యువనేత గొంప

విశాలాంధ్ర-శృంగవరపుకోట : 'గొంప క్రిష్ణ విద్యా సంకల్పం' అనే కార్యక్రమ బ్రోచర్లు, పోస్టర్లను ఎస్.కోట పట్టణంలోని యువనేత గొంప క్రిష్ణ నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య అతిథిలుగా విచ్చేసిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జి కోళ్ల లలిత కుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా యువనేత గొంప క్రిష్ణ మాట్లాడుతూ శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలో ఐదు మండలాల వారికి ఎస్.కోట పట్టణంలో ఒక ప్రవేశ పరీక్షను 100 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన తొలి 175 మందిని విజేతలుగా ప్రకటించడం జరుగుంతుందన్నారు. మహిళలకు 33% రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. అభ్యర్థి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎంపిక చేసుకున్న పరీక్ష ఆధారంగా ప్రశ్నాపత్రం ఇవ్వబడుతుందన్నారు. శృంగవరపుకోట నియోజక వర్గంలో అన్ని విభాగాలు కలిపి 175 మందిని విజేతలుగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. వివరాలకు గొంప దుశ్యంత్ కుమార్ : 9885577145, దండుపాటి ఎర్నాయుడు : 9000283802 ముక్కా రామక్రిష్ణ (ఆర్కే) : 7032309324 గనివాడ సతీష్ 8247218928 సంప్రదించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న రాష్ట్ర స్థాయి, టీడీపీ విశాఖ పార్లమెంటరీ, నియోజకవర్గ పరిధిలో ఉన్న టీడీపి నాయకులు, ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ హోదాల్లో గల మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఐటిడిపి, టి.ఎన్.ఎస్.ఎఫ్, తెలుగుయువత, తెలుగుమహిళా, తెలుగురైతు, క్లస్టర్, యూనిట్ ఇంఛార్జిలు, బూత్ కోఆర్డినేటర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ హోదాల్లో ఉన్న అనుబంధ నాయకులు పాల్గొన్నారు.

నేటి పాదయాత్ర ను జయప్రదం చేయండి

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : స్థానిక బొబ్బిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ కాంప్లెక్స్ దగ్గర నుండి గొల్లపల్లి బైపాస్ రోడ్డును అనుసరించి ఉన్న దాడితల్లి కోవెల వరకు గల రహదారి అంతా పెద్ద పెద్ద గుంతలు గతకలతో అత్యంత దారుణంగా ప్రమాదభరితంగా మారిందని దీనితో పాదచారులు వాహనదారులు పలు ప్రమాదాల బారిన పడుతున్నారని రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు మున్సిపల్ అధికారులకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన తెలియజేసిన నేటి వరకు చర్యలు చేపట్టకపోవడంతో అందుకు నిరసనగా చేపట్టడం పట్టనందుకుతెలియజేసిన ఉన్నది.ఈ రహదారి ద్వారా ప్రయాణించిన వాహనదారులు ప్రజానీకం మొత్తం కూడా చాలా అవస్థలు పడుతూ శనివారం బైపాస్ రోడ్డు దాడితల్లి కోవెల వద్ద నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు జరుగు కార్యక్రమానికి టిడిపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని పాదయాత్ర ను జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన పిలుపునిచ్చారు. దేశతల్లమ్మ గుడి దగ్గర కొబ్బరికాయలు కొట్టి ఈ కార్యక్రమాన్ని ముగింపు ఉంటుందని తెలిపారు. ఈ యొక్క పాదయాత్రకు బొబ్బిలి పట్టణ మరియు మండల తెలుగుదేశంపార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యావన్మంది ఉదయం 9:30 గంటలకు బైపాస్ రోడ్డు గల దాడితల్లి కోవెల వద్దకు హాజరుకావాలని ఈ ఈ పాదయాత్ర కార్యక్రమానికి టిడిపి మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మను నాయుడు కూడా హాజరు కానున్నారని తెలిపారు.

రైల్వే స్టేషన్లో గంజాయి కలకలం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: 8 కేజీల గంజాయితో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసిన సంఘటన పార్వతిపురం పట్టణంలో నెలకొంది. ఆర్ పి ఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ లంక రమణ తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కాశీ సింహాచల్ దోసకాసి అనే ఇద్దరు వ్యక్తులు ఒరిస్సా నుంచి కాశీకి గంజాయిని తీసుకువెళ్లడానికి ప్రయత్నించే సమయంలో పార్వతీపురం పట్టణ రైల్వే స్టేషన్లో వీరిని అదుపులోకి తీసుకోవటం జరిగిందని వీరిద్దరిపైన కేసు నమోదు చేసి రమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా

అశోక్ గజపతికి పూర్ణకుంభం ఇచ్చిన వైదిక సిబ్బందికి నోటీసులు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఈనెల 5న రామతీర్థంలో నిర్వహించిన టిడిపి బస్సుయాత్రలో అత్యుత్సాహం చూపించి నిబంధనలకు విరుద్ధంగా పూర్ణకుంభంతో అశోక్ గజపతికి స్వాగతం పలికిన రామతీర్థం ఆలయ వైదిక సిబ్బందికి శుక్రవారం నోటీసులు జారీచేశారు. రామతీర్థం ఆలయ ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతి రాజుకి ఆలయానికి ఆరు కిలోమీటర్ల దూరం వెళ్లి వైదిక సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దీనిపై చర్యల్లో భాగంగా ఆరుగురు వైదిక సిబ్బందికి నోటీసులు జారీచేసినట్లు ఆలయ ఇఓ కిషోర్ కుమార్ వెల్లడించారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



విశాలాంధ్ర-వేపాడ: ఎన్నో ఏళ్ల నుండి పరిష్కారం కానీ సమస్యలను జగనన్న సురక్ష కార్యక్రమంలో ద్వారా పరిష్కరించడం జరుగుతుందని శృం గవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని నీలకంఠరాజుపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం మండల తహసీల్దార్ కే.ప్రసన్న కుమార్ జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సురక్ష కార్యక్రమంలో 11రకాల సేవలను ప్రజలు ఉపయోగించుకోవచ్చన్నారు. నీలకంఠరాజుపురం గ్రామంలో పలు శాఖలకు సంబంధించి 104 మంది లబ్దిదారులు దరఖాస్తులు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు సంపూర్ణ పరిపాలన అందించుటకు గాను సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.అలాగే డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మునుపెన్నడు ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా పేదలకు సంక్షేమాలు పథకాలను అందిస్తూ రామరాజ్యం లాంటి పాలన అందిస్తున్నారన్నారు.ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో కొత్త పెన్షన్లు మంజూరు కాగా ఆగస్టులో పంపిణీ చేయడం జరుగుతుందని డిసిసిబి చైర్మన్ తెలిపారు.ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి మాట్లాడుతూ గ్రామంలో ఎప్పటి నుంచో అతిపెద్ద సమస్యగా ఉన్న రేషన్ కార్డుల సమస్య జగనన్న దయవల్ల జగనన్న సురక్ష కార్యక్రమంలో ద్వారా పరిష్కారం అయిందన్నారు. చిన గుడిపాల సర్పంచ్ భోజంకి రామనాయుడు మాట్లాడుతూ జగనన్న సురక్షలో భాగంగా 11 సర్వీసులలో పట్టాదార్ పాస్ పుస్తకాల ముటేషన్కు సంబంధించిన 2,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు 2, సమస్య పరిష్కారం కాలేదని తెలుపగా వెంటనే తహసీల్దార్ కలుగజేసుకొని సాయంత్రానికల్లా సమస్యని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మండలంలోని నల్లబిల్లి గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిసాయి కూర్మనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా పలువురికి ధ్రువపత్రాలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గీ బాబు, గ్రామ సర్పంచ్ గొటివాడ దేవి, ఉప సర్పంచ్ కంది పల్లి పెదనాయుడు,జెసిఎస్ కన్వీనర్ భోజంకి శ్రీను, వేచలపు ఈశ్వరరావు,నల్లబిల్లి గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సూర్య కుమారి,మురళి,చిరంజీవి, ఆర్ఐ రామలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు సంధ్య,శ్వేత,అప్పలనాయుడు,మరియు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతులు చూడి పశువులను గమనించాలి

విశాలాంధ్ర-కొత్తవలస: మండలంలోని రైతులందరూ సకాలంలో చూడు పశువులను కాలనీ ప్రాంతీయ పశు వైద్యాధికారి గంగాధర్ పేర్కొన్నారు. శుక్రవారం అద్దూరువానిపాలెంలో పశువైద్య సిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులుసబ్సిడీపై పశుగ్రాసాలను పశువులను పెంచుకోవాలనిసూచించారు .సబ్సిడీపై ఇస్తున్న గడ్డి విత్తనాలు తీసుకొని పశుగ్రాసాన్ని ఎక్కువగా పెంచుకోవాలన్నారు. సకాలంలో పశువులను తనిఖీ చేయించి చూడు పరీక్షలు చేయించుకుని రోగనిరోధక టీకాలువేయాలని తెలిపారు. గర్భకోసవ్యాధులు ఎప్పటికప్పుడు గమనించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏహెచ్ఏలు ఉన్నారు.

రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన పురందేశ్వరి కి

పలువురు శుభాకాంక్షలు



విశాలాంధ్ర-గజపతినగరం: రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన దగ్గుపాటి పురందేశ్వరి కి గజపతి నగరం విజయనగరం నేతలు ఈశ్వరరావు అల్లూరి రామకృష్ణంరాజు మజ్జి రమేష్ దుర్గాప్రసాద్ వెంకట్రావు లు శుక్రవారం విజయవాడలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా గజపతినగరం నియోజకవర్గ ఇన్చార్జ్ ఈశ్వరరావు మాట్లాడుతూ పురందేశ్వరి రాకతో నూతన ఉత్సాహం వచ్చిందన్నార.ు ఆమె నియామకం తమకు అందరికీ గర్వకారణంగా భావిస్తూ పార్టీని మరింత ఉత్తేజ పరచి జిల్లాలో పనిచేస్తామని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

జగనన్న సురక్షతో ప్రజానీకానికి ఎంతో రక్ష

జెడి వలస జగనన్న సురక్షలో ఎమ్మెల్సీ రఘురాజు



విశాలాంధ్ర-జామి: జగనన్న సురక్ష పథకం అమలుతో ప్రజానీకానికి ఎంతో రక్షణ కలుగుతుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. శుక్రవారం మండలంలోని జడ్డేటివలస గ్రామసచివాలయ కార్యాలయం వద్ద తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరమును ఆయన సందర్శించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేయటమే లక్ష్యంగా, ప్రభుత్వం జగనన్న సురక్ష అనే బృహత్తర కార్యక్రమం చేపట్టిందని అన్నారు. సంక్షేమ పథకాల అమలును ప్రజానీకం స్వాగతిస్తున్నారని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక లో రాజకీయాలకు తావులేదని, జగనన్న ప్రభుత్వంలో అర్హత ఒక్కటే కొలమానం అని, అర్హులై ఉంటే చాలని ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని 1902 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. వీటి నుండి పలు వినతులను స్వీకరించడం జరిగిందన్నారు. జగనన్నకు చెబుతాం కార్యక్రమానికి కొనసాగింపుగా జగనన్న సురక్ష కార్యక్రమం రూపకల్పన జరిగిందన్నారు. సగటు ప్రజానీకం నుండి వెళ్లిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపటమే ముఖ్యమంత్రి అంతిమ ఉద్దేశం అని అన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మరిన్ని సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారన్నారు. శతశాతం పథకాలు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటిముంగిటకే అందుతున్నాయన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మిగిలిన కుటుంబాలకు కూడా లబ్ధిచేకూరే విధంగా ప్రయత్నించడం జరుగు తుందన్నారు. అలాగే ఈ ప్రత్యేక క్యాంపుల ద్వారా సర్టిఫికెట్లు (జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్ కార్డు డివిజన్, హౌస్ హెరీల్డ్ డివిజన్, ఆదాయం) మొదలైన 11 రకాల ధ్రువీకరణపత్రాలు సర్వీస్ ఛార్జ్ లేకుండా ఉచితంగా అంది స్తున్నారన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధుల తో కూడిన టీమ్ ప్రతి ఇంటినీ సందర్శిస్తుందని, అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే వారిని గుర్తించి సమస్య పరిష్కారానికి కావల్సిన పత్రాలు సేకరిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,ఆర్ఐ శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి శివకుమారి, సచివాలయసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శంకుస్థాపనలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో వివిధ ప్రాంతాలలో కోటి ఐదు లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపన చేశారు. 26వ డివిజన్ జొన్న గుడ్డిలో కళ్యాణ మండపం నిర్మాణానికి, 27వ డివిజన్ రింగ్ రోడ్ లో కాలువ నిర్మాణానికి, 28వ డివిజన్లోని రాజీవ్ నగర్ కాలనీలోనూ, రైతు బజార్ సమీపంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మీడియాతో మాట్లాడుతూ కోటి ఐదు లక్షల రూపాయలతో నగరంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. శంకుస్థాపన మాస మహోత్సవాలలో భాగంగా నెల రోజులపాటు ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తున్నామన్నారు.మొత్తం 116 పనులను ప్రారంభించనున్నామని తెలిపారు. అవి వెను వెంటనే పనులు ప్రారంభించి పూర్తయ్యే విధంగా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గతంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించే దిశగా ప్రజలకు సంపూర్ణ మౌలిక సదుపాయాలు కల్పించాలన్న ఉద్దేశంతో నగరమంతా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గతంలో కూడా చేపట్టిన పనులు దాదాపుగా పూర్తయ్యాయన్నారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమలాంటి నాయకులకు ఇస్తున్న ప్రోత్సాహంతోనే అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు.అర్హతే ప్రమాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నామన్నారు. ఎక్కడ అవినీతి, లంచగొండితనం లేకుండా పూర్తి పారదర్శకంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయా యాదవ్, స్థానిక కార్పొరేటర్లు దుప్పాడ సునీత, జాకీర్ హుస్సేన్, నాయిని పద్మ, వైసిపి నాయకులు ఎవర్న కుమారస్వామి, నాయన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని కి విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం 30వ వార్డు కౌన్సిల్ సభ్యులు వాడపల్లి వనజ,మనోజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంనికి విశేష స్పందన లభించింది.కార్యక్రమం నీ బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణు గోపాల నాయుడు చేతుల మీద గా ప్రారంభించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరులు వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన 30వ వార్డు కౌన్సిల్ సభ్యులు వాడపల్లి వనజ మనోజ్ కుమార్ సేవలను కొనియాడారు. కార్యక్రమం లో పట్టణ వార్డు కౌన్సిలర్లు పాలవలస ఉమామహేశ్వరరావు,నవరాపు బాబు, ఇంటి గోవింద రావు,శీర లక్ష్మి, దిబ్బ సునీత తదితరులు పాల్గొన్నారు

ఎంపీ కి సిపిఎం వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర -గజపతినగరం: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గజపతి నగరంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కు సిపిఎం పార్టీ నాయకులు వి లక్ష్మి జి శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు గజపతినగరం నుండి మెంటాడ గ్రామానికి వెళ్లే ముందుట పురిటిపెంట రైల్వే గేటు మరియు గజపతినగరం నుండి బొబ్బిలి పార్వతీపురం వెళ్లే మార్గంలో మానాపురం వద్ద రైల్వే గేటు కలదని జాతీయ రహదారిలో భాగంగా ఉన్నాయని ఈ రెండు గేట్లు వద్ద అండర్ బ్రిడ్జి మరియు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాహనదారులు విద్యార్థులు ప్రజలు రైతులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ బ్రిడ్జిల నిర్మాణానికి తగిన నిధులు సమకూర్చి తగు చర్యలు తీసుకొని చేపట్టాలని ప్రజల తరపున వినతి పత్రం అందజేశారు.

కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పరిశ్రమల అధికారి

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా పరిశ్రమల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎం వి కరుణాకర్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. జిల్లాలోని ఔత్సాహికులను పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహాన్ని అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

పిఆర్టీయు సభ్యత్వానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలో శుక్రవారంనాడు పి ఆర్ టి యు సభ్యత నమోదు కార్యక్రమంను అన్ని ఉన్నత పాఠశాలల్లో నిర్వహించగా అనూహ్య స్పందన లభించిందని జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు పోలేటి తవిటినాయుడు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పాఠశాలలో బదిలీలు మరియు పదోన్నతుల పొందిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ గా మార్చాలని కోరారు. పిఆర్సి కమిటీ ప్రకటన చేశారు కాబట్టి కమిటీ ఐఆర్ ప్రకటన చేయాలని, పిఎఫ్ లో ఏపీజేఎల్ఐ అలాగే సంపత్ సెలవుల్లో చాలా నిధులు విడుదల చేయాలన్నారు. యాప్ ల భారం ఉపాధ్యాయులకు తగ్గించాలని, హేతుబద్ధీకరణ కారణంగా ఉపాధ్యాయులను ఇబ్బందులు పెట్టవద్దని కోరారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్ర జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగి రవికుమార్ ,మండలఅధ్యక్ష కార్యదర్శులు ఈశ్వరరావు, దొర తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు ..

నెలాఖరుకి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

విశాలాంధ్ర-విజయనగరం : ఈ నెలాఖరులోగా ఇచ్చిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి బిఎన్ దివాన్ ఆదేశించారు. ఆయన శుక్రవారం జిల్లాలో పర్యటించారు. గుంకలాం, కొండకరకాం లేఅవుట్లను పరిశీలించారు. నిర్మాణాలను తనిఖీ చేశారు. గృహనిర్మాణ శాఖాధికారులతో సమీక్షించారు. నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 77,021 ఇళ్లు మంజూరు కాగా తొలిదశ క్రింద 36,233 ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వీటిలో ఇప్పటివరకు 32,883 ఇళ్లు పూర్తి అయ్యాయని, మిగిలినవాటిని ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే రెండో దశక్రింద చేపట్టనున్న సుమారు 30వేల ఇళ్లను డిసెంబరు నెలాఖరునాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో చొరవ చూపాలి

విజిలెన్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఆదేశాలు
సమావేశానికి హాజరైన ఎస్పీ, జేసీ, డీఆర్వో, సభ్యులు, అధికారులు

విశాలాంధ్ర-విజయనగర : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో అధికారులు, పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ ఆదేశించారు. విద్య, వైద్య ఇతర మౌలిక వసతుల కల్పనలో వారికి పూర్తి స్థాయి సహకారం అందించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా దళితుల పట్ల వివక్ష చూపరాదని హెచ్చరించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆమె జిల్లా ఎస్పీ దీపికా ఎం. పాటిల్, జేసీ కె. మయూర్ అశోక్ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. కమిటీ సమావేశంలో భాగంగా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రత్నం అజెండా అంశాలను వెల్లడించారు. గత సమావేశంలో వచ్చిన అంశాలు తీసుకున్న చర్యల గురించి వివరించారు. సమావేశంలో భాగంగా పలు అంశాలు చర్చకు వచ్చాయి. సభ్యులు పలు ప్రశ్నలు లేవనెత్తారు. దళితుల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా శ్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని ప్రయివేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం సరిగ్గా అమలు కావటం లేదని సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా... పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. రాజాం, రేగిడి మండలాల పరిధిలో శ్మశాన వాటికల ఏర్పాటుకు అనుకూలమైన స్థల పరిశీలన చేసి కేటాయించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే రాజాం పట్టణ పరిధిలో ఎస్సీ సామాజిక భవన నిర్మాణానికి స్థలం కావాలని సభ్యులు కోరగా పరిశీలన చేసి అనువైన స్థలాన్ని కేటాయించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణలో భాగంగా వస్తున్న సాక్షులకు టీఏ, డీఏలు నిబంధనల ప్రకారం సకాలంలో చెల్లించాలని అధికారులకు సూచించారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం సభ్యులు విజ్ఞప్తి చేయగా వివిధ విభాగాల్లో ఖాళీల వివరాలను సేకరించి నివేదిక అందజేయాలని సాంఘిక సంక్షేమ శాఖ డీడీని కలెక్టర్ ఆదేశించారు. రాజాం పట్టణ పరిధిలో బాలికల వసతి గృహానికి సరైన రక్షణ లేదని తెలుపగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాజాం పట్టణంలో గుడి, బడికి సమీపంలో ఉండే మద్యం దుకాణాల విషయంలో నిబంధనలు పాటించి తగిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో కలెక్టర్‌తో పాటు ఎస్పీ దీపికా ఎం.పాటిల్, జేసీ కె. మయూర్ అశోక్, డీఆర్వో ఎం. గణపతిరావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రత్నం, విజయనగరం ఆర్డీవో ఎం. సూర్యకళ, కమిటీ సభ్యులు భానుమూర్తి, సీహెచ్. శ్రీను, ఆర్. జయరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, డీఎస్పీలు, తహశీల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చోడి పంట విస్తీర్ణత పెంచాలి

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం గజపతినగరం రైతు భరోసా కేంద్రం నందు నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతల పైడిరాజు హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా చోడి పంట విస్తీర్ణం పెంచాలని చోడి పంట వలన కలుగు ప్రయోజనాలు గూర్చి వివరిస్తూ ఇలా పండిన పంటను వరిలాగా రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎంఎస్పీ ధరలకు ప్రభుత్వం కొనుగోలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు కౌలు రైతులను గూర్చి వారికి రెవెన్యూ శాఖ ద్వారా కౌలు కార్డులు అందజేయాలని కోరడం జరిగింది పిఎం కిసాన్ కోసం అర్హులైన రైతులు ఈ కేవైసీ చేయించాలని సహాయకులకు తెలిపారు మరియు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ ఖరీఫ్లో విత్తన సరఫరా చక్కగా నిర్వహించేందుకు అభినందనలు తెలియజేశారు అదేవిధంగా ప్రభుత్వం అందించే ప్రతి పథకం మీద రైతులకు అవగాహన కల్పిస్తూ అన్ని పథకాలు రైతులకు కోరారు ఈ కార్యక్రమంలో చోడి చిరు సంచుల పంపిణీ మరియు కంది విత్తనాల చిరు సంచుల పంపిణీ ఏడి కే మహారాజన్ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పైడిరాజు చేతుల మీదుగా చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏడిఏ కే మహారాజన్ పశుసంవర్ధక శాఖ డాక్టర్ వెంకటరమణ ఎంపీడీవో కార్యాలయం పరిపాలనాధికారి పప్పు సుదర్శనం మరియు రైతులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర-కురుపాం: జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులై ఉండి సంక్షేమ పథకాలకు పొందని వారి సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వి .వి .శివరామప్ప సూచించారు.. శుక్రవారం నీలకంఠాపురం పంచాయతీలో సర్పంచ్ ఎస్. మన్మధరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శివరామప్ప మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి ఇంకా మిగిలి ఉన్నటువంటి వారు జగనన్న సురక్ష కార్యక్రమంలో ధరఖాస్తు చేస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని , లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బి. అన్నాజీ రావు , మాజీ ఏఎంసి చైర్మన్ ఎన్. వెంకట్రావు ఎంపీటీసీ రాజేశ్వరి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులోప్రభుత్వ సేవలు.

విశాలాంధ్ర-వంగర : ప్రజలకు అందుబాటులోకి ప్రభుత్వ సేవలు అందించేందుకే ప్రభుత్వం గ్రామ సచివాలయం వ్యవస్థను ఏర్పాటుచేసినట్లు రాజాం శాసన సభ్యులు కంబాల కోగులు, ఎం.ఎల్. సీ పాలవలస విక్రాంత్,ఎంపీపీ సురేష్ ముఖర్జీ అన్నారు.శుక్రవారం నాడు మధ్యాహ్నం మండలం లోని (ఓని) మగ్గూరు, కొప్పర వలస ల్లో గల గ్రామ సచివాలయం వెల్ నెస్, హెల్త్ సెంటర్లను ప్రారంభించారు.అనంతరం ఈసందర్భంగా వారు ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రజలకు వారి,వారి గ్రామాల్లో నే అన్ని సేవలు అందించేందుకు సచివాల యాలు, రైతు భరోసా కేంద్రాలు,వెల్ నెస్ సెంటర్లను, హెల్త్ సెంటర్ లను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేశామన్నారు. దీంతో గ్రామాల్లో ప్రజలు ప్రజలకు ఇబ్బందులు తప్పాయన్నారు.బయట కు ప్రజలు వెళ్ళకుండా వారి వద్దకే ప్రభుత్వం సేవలను ఏర్పాటు చేసిందన్నారు.గ్రామాల్లో మండల కేంద్రాలు కంటే ఎక్కువ నిధులు వెచ్చించి భవనాలు నిర్మించామని వారన్నారు. (ఓనే) మగ్గూరు సుమారు గా రూ.70 లక్షలు, కొప్పర వలస లో రూ 80 లక్షలు తో సచివాలయ,భవనాలు, అర్బికేలు, వెల్ నేస్, సెంటర్లను నిర్మించి నట్లు వారన్నారు.వీటితో ప్రజలు ఆరోగ్య సేవలు, రైతులకు అవసరమైన విత్తనాలు,అన్ని రకాల సర్టిఫికేట్లు,తదితర అన్ని సేవలు మరువలేనివని వారన్నారు.ప్రజలకోసం చేస్తున్న ఈ పనులు చూసి,ప్రజలు మరలా జగన్ మోహన్ రెడ్డి కే ఓట్లు వేయాలని కోరారు. గ్రామాల్లో నుంచే పరిపాలన జరుగుతుందన్నారు.అలాగే సురక్ష కార్య క్రమంవల్ల అందరికీ ఇల్లకే సర్టిఫికేట్లు,తదితర వాటిని అందిస్తున్నారని వారన్నారు.ఈ కార్యక్రమం లో ముందుగా సచివాలయ వెల్ నెస్,అర్బికే, భవనాలను వీరు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎంపీపీ సురేష్ ముఖర్జీ, జెడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శన రావు, డాక్టర్ జ్యోతి,విహెచ్ వో చొక్కాపు రామారావు, పంచాపంచాయతీ రాజ్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ జయప్రకాష్, సర్పంచ్ లు ఎస్.శ్రీరామమూర్తి, వైసీపీ నాయకులు ఎంపిడివో వి.శ్రీనివాసరావు, డీటి బి.సుందరరావు,తదితర అన్ని శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్డు తెగల వారికి కేటాయించిన నిధులను వారికోసం పూర్తిస్థాయిలో ఖర్చుచేయాలి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు రాజ్యాంగ నిష్పత్తి ప్రకారం షెడ్యూల్డు తెగల వారికి కేటాయించిన నిధులను వారికోసం పూర్తిస్థాయిలో ఖర్చుచేయాలని కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ ఆదేశించారు. ముఖ్యంగా ఇళ్ల నిర్మాణం చేపట్టే గిరిజనులకు ఇళ్లనిర్మాణం పూర్తిచేసేలా అవసరమైన సహకారాన్ని గృహనిర్మాణ సంస్థ అందించాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ నియామకాలు చేపట్టినపుడు రోస్టర్ విధానంలో ఎస్.టి.లకు దక్కాల్సిన పోస్టులను వారితోనే భర్తీ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఎస్.టి. కుటుంబాల్లోని పిల్లలందరూ శతశాతం బడిలో చేరేవిధంగా చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఎస్.టి. సబ్ ప్లాన్ అమలుపై కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, గిరిజన సంక్షేమ అధికారి చంద్రశేఖర్ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో దోమల నివారణ మందు పిచికారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : కొట్టాం పీహెచ్సీ పరిధిలోని ఎస్.కోట మండలంలో ఉన్న 7 వసతిగృహాలను జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాల మేరకు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్, ఎస్.కోట సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో దోమల నివారణ మందును ఎస్టీ, ఎస్సీ, బీసీ బాలురు, బాలికల వసతి గృహాలకు దోమల మందు (ఏసీఎం 5%)ను శుక్రవారం పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్స్ వార్డెన్స్, హెడ్మాస్టర్స్, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ శంకర్, సబ్ యూనిట్ అధికారి బి.శ్రీనివాస రావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

షెడ్యుల్ ప్రాంతం నిర్ధారణకు గవర్నర్ చొరవ చూపాలి

ఆదివాసీ జెఎసి గవర్నర్ కు అభ్యర్ధన

విశాలాంధ్ర-కురుపాం: ఆంధ్ర ప్రదేశ్ లో ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతం గుర్తింపు ,హద్దులు నిర్ధారణకు స్థానిక ఐటిడిఏ అధికారులు ,జిల్లా కలెక్టర్ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని తక్షణమే గవర్నర్ చొరవ చూపి షెడ్యూల్ గ్రామాల గుర్తింపు ,హద్దులు నిర్ధారణకు చర్యలు తీసుకోవాలని ఆదివాసీ జెఏసి గౌరవ అధ్యక్షుడు ,మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు ఆధ్వర్యంలో గవర్నర్ కార్యాలయానికి లేఖ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ తరుపున అతి ముఖ్యమైన, ఆదివాసీలకు అవసరమైన ప్రధాన సమస్య ఏజెన్సీ ఏరియా హద్దులు, గ్రామాల విషయంలో స్పష్టత లేదని, ఐటిడిఏ పిఓఛ మరియు జిల్లా కలెక్టరు, ప్రభుత్వ ఉన్నతాధికారులు నిర్ధారణ చేయక ఆదివాసీలు చాలా ఇబ్బందులకు గురౌతున్నారన్నారు.. ఆదివాసీల హక్కులు కాపాడుటలో గవర్నరు సమగ్రమైన ధర్యాప్తు నిర్వహించి గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు న్యాయం చేయాలనీ ఆదివాసీ జెఏసి ఒక రిప్రజెంటేషన్ అధ్యక్షులు నిమ్మక జయరాజు ఆధ్వర్యంలో అందజేసి నట్లు తెలిపారు. అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ బిడ్డిక రామారావు గారు, వైస్ చైర్మన్ కొండగొర్రె ఉదయ్ కుమార్, నిమ్మక అన్నారావు, సీదరపు సుబ్బారావు మండల గిరిధర రావు, కూరంగి నరేష్ లు గిరిజనుల గోడు విన్నవించుకున్నారు.

జగనన్న సురక్ష ..లో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మక చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు లబ్ధిదారులు ఎటువంటి డబ్బులు చెల్లించకుండా ఫ్రీగా ఇస్తున్న కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అర్హులైన లబ్ధిదారులు జగనన్న సురక్ష కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు పిలుపునిచ్చారు. పురపాలక సంఘంలో గల 4వ సచివాలయం మరియు 12వ సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు. సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆయా సచివాలయల పరిధిలో వారం రోజులు పాటు ప్రభుత్వ అధికారులు,వాలంటీర్లు సర్వే చేపట్టి ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు కోసం నమోదుచేయగా మంజూరు కాబడిన ధ్రువీకరణ పత్రాలును ఎమ్మెల్యే శంబంగిచే లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు,వార్డు కౌన్సిలర్లు తెంటు పార్వతి,బొత్స రమణమ్మ, కొర్లపు రామారావు,మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు,జేసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు,వైసీపీ నాయకులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో సీఐ రికార్డుల పరిశీలన



విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక పోలీస్‌స్టేషన్ రికార్డులను,కేసులను, ప్రమాదాలు తదితర అంశాలను పార్వతీపురం గ్రామీణ సీఐ ప్రసాదరావు క్షుణ్ణంగా పరిశీలించారు.శుక్రవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శన చేశారు. స్టేషన్ పరిధిలోని కేసులను అడిగి తెలుసుకొని వాటిపై సిబ్బంది తీసుకున్న చర్యలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలోని రాష్ట్ర రహదారి సుమారు 16కిలోమీటర్లు వున్నందున రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకొంటున్న జాగ్రతలు తెలుసుకొని ఆయన పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పి ఇతరపోలీస్ అధికారుల అదేశాలు సూచనలు సలహాలను పాటిస్తూ శాంతి భద్రతలు పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. వాహనాలు తనిఖీలు, అపరాధ రుసుం వసూలు, ఓఎస్ డ్రింకింగ్, మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై చర్యలు, మైనర్లు వాహనాలపై అవగాహన, అసాంఘీక కార్యకలాపాల గురించి ఆరా తీస్తూ వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.దొంగతనాలపై సిబ్బంది అప్రమత్తతతో ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ నీలకంఠం,ఏఎస్ఐ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

వంగర పీహెచ్‌సీకి రూ. 50 లక్షలతో అదనపు భవనం

విశాలాంధ్ర-వంగర : వంగర ప్రధమికారోగ్య కేంద్ర అదనపు భవనం నకు రూ.50 లక్షల మంజూరైన ట్లు ఎంపీపీ సురేష్ ముఖర్జీ తెలిపారు.శుక్రవారం నాడు వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ అదనపు భవనం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ భవనం త్వరిత గతిని పూర్తి చేయటానకి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన చెప్పారు.ఈ భవనం నిర్మిస్తే పేషెంట్లకు సిబ్బందికి,సమావేశాలు ఏర్పాటుకు అనుకూలంగా ఈ భవనం వల్ల అవకాశం ఉంటుందన్నారు.

కల్వర్టును ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని పిడబ్ల్యూడి మార్కెట్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన కల్వర్టును డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. 35 లక్షల రూపాయలతో నిర్మించిన కల్వర్టు ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా నిలవనుంది. నిత్యం వర్తకులు, వినియోగదారుల రాకపోకలతో రద్దీగా ఉండే కల్వర్టు నిర్మాణం పట్ల స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం త్వరితగతిన కల్వర్టు నిర్మాణానికి సహకరించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామికి స్థానిక వర్తకులు వ్యాపారవేత్తలు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వర్తక సంఘం ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ మార్కెట్ కు ప్రధాన ద్వారమైన కల్వర్టు శిధిలావస్థకు చేరడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. సమస్యను డిప్యూటీ స్పీకర్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి 35 లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారన్నారు. తక్షణమే కార్యరూపం దాల్చి కల్వర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే వర్షం కురిసిన సమయంలో మార్కెట్ ప్రాంతం అంతా గతంలో నీటితో నిండిపోయేదని, దీనివల్ల దుకాణదారులు ఎంతో నష్టాన్ని చవిచూసేవారని అన్నారు. అటువంటి సమస్యను కూడా తక్షణమే పరిష్కరించి మార్కెట్లో ఉన్న ప్రధాన కాలువను నిర్మించి పునర్జీవం తెప్పించిన టిప్యూటీ స్పీకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, ఎవర్న కుమార స్వామి, కేదార శెట్టి లక్ష్మణమూర్తి, వర్తక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో మీఇంటి వద్దకే ధృవపత్రాలు

రామభద్రపురం జగనన్న సురక్షలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-జామి: 2019కి ముందు రాష్ట్రంలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని, చిన్న ధృవ పత్రాలకు సైతం అనేక రోజులు పడిగాపులు కాసినా ఉపయోగం లేకపోయిందని ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం మండలంలోని రామభద్రపుర అగ్రహారంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపిడివో ఎం.సతీష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే లబ్ధిదారులకు పలు రకాల ధృవ పత్రాలను అందజేసారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. జన్మభూమి కిరికిరి కమిటీలతో నాటి ప్రభుత్వం ప్రజలను తమ చుట్టూ తిప్పించుకోవడం మనకందరికీ తెలుసన్నారు. కానీ జగనన్న అధికారంలోకి వచ్చాక నేరుగా ఏపథకమైన లబ్ధిదారులకే చేరుతుందని అన్నారు. అంతకు ముందు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆర్‌బికె భవనాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంబించారు.ఈకార్యక్రమంలో ఎంపిపి ఎస్.అరుణ, మండల వైకాపా కన్వీనర్ గొర్లె రవికుమార్, డిటి సునీత, సర్పంచ్ యర్రా కృష్ణ, ఎంపిటిసి ముగడ నాగమణి, రాష్ట్ర కార్పోరేషన్ డైరక్టర్ చలుమూరి సత్యారావు, వైస్‌ఎంపిపి గేదెల వెంకటరావు, జెసిఎస్ చైర్మన్ ఎస్. చంద్రునాయుడు, పిఆర్ డిఇ నాయుడు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల పనిభారం తగ్గించాలంటూ 18న ధర్నా

విశాలాంధ్ర-బెలగాం: ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆశ వర్కర్స్ కు పనిభారం తగ్గించాలని కోరుతూ ఈనెల 18న డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ధర్నాను సిఐటియు ఆధ్వర్యంలో చేయునున్నామని నాయకులు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. ఆశ వర్కర్స్ కు పనిభారం తగ్గించాలని, సంబంధం లేని పనులు చేయించరాదని, ఆన్లైన్ వర్క్ భారాన్ని తగ్గించాలని, ఆన్లైన్ లేదా రికార్డ్స్ వర్క్ ఏదైన ఒక పని ఒక్కసారి మాత్రమే చేయించాలని, అధికారుల బెదిరింపులు, వేదింపులు ఆపాలని, నాణ్యమైన సెల్ ఫోన్స్, 4జి సిమ్ లు ఇవ్వాలని, మొబైల్ వర్క్ పై శిక్షణ ఇవ్వాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్ వెంటనే అమలు చెయ్యాలని, సచివాలయాలు, సబ్ సెంటర్లలో ప్రతిరోజూ ఉదయం నుండి సాయంత్రం వరకు కూర్చోబెట్టడం ఆపాలని, రిజిస్టర్ లో ప్రతిరోజూ సంతకాలు చేయటం ఆపాలని, పి.హెచ్.సి కి పిలిపించిన ప్రతి సందర్భం లోనూ టిఎ, డిఎ లు ఇవ్వాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ జూలై 18న డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆశ వర్కర్ల పై పని భారాన్ని పెంచిందని, 10వేలు వేతనం ఇస్తామనే పేరుతో 24 గంటలు వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. ఆశ వర్కర్స్ సమస్యల పరిష్కారం కై జూలై 18వ తేదీన డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద జరిగే ధర్నా లో ఆశలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చిందని అన్నారు. కార్యక్రమంలో ఆశాలు ఎం. గౌరీ, శివాని, త్రివేణి, భాగ్యలక్ష్మి, సుశీల, ఇందిరా, గొర్లి వెంకటరమణ పాల్గొన్నారు.

నాణ్యత గల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : పీవో

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఎ పరిధిలో చేపడుతున్న ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. శుక్రవారం పంచయాతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, గిరిజన సంక్షేమ ఇంజానీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ త్రాగునీరు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. గిరిజన గ్రామాల్లో త్రాగినీటి ఇబ్బందులు రాకూడాదని అన్నారు. సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజన గ్రామాల్లో రోడ్ల నిర్మానానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమం లో పీఆర్ ఈఈ రాధారాణి, డీఈ లోకనాథం, గిరిజన సంక్షేమ శాఖ డీఈ క్రిష్ణ కుమార్, శ్రీనివాసరావు, డీఈ ఢిల్లీశ్వరరావు, ఇతర ఏఈలు పాల్గొన్నారు.

98శాతం హామీలను పరిష్కరించిన ఘనత వైసీపీదే

ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 98 శాతం హామీలను నెరవేర్చిన ఘనత మన ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మండలంలోని అలుగుబిల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే, వైసీపీ నాయకులను ప్రజలు ఘనస్వాగతంతో ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉండటమే మన ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇక ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలు, ప్రభుత్వ విధానాలు, గత టిడిపి %డ% ప్రస్తుత వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వంలో పాలనా వ్యత్యాసాలు గురించి ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మోదే కాశీ విశ్వనాథ్, బీల వెంకట్రావు, చామలపల్లి సర్పంచ్ జుత్తాడ సూర్యారావు, రాయవరపు సత్యం మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం:మండల వ్యవసాయాధికారి ఎస్.అవినాష్ అధ్యక్షతన సీతానగరం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం జరిగింది.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారు అవినాష్ మాట్లాడుతూ ఖరీఫ్ పంట కాలానికి సంభందించి రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇప్పటి వరకూ సరఫరా చేసిన పచ్చి రొట్ట మరియు వరి విత్తనాల గూర్చి తెలియచేయడం జరిగింది.అలాగే కౌలు రైతులు కార్డులు ఇప్పటివరకూ 517 మంజూరు చేయడం జరిగిందని, వాటి ద్వారా భూమిలేని కౌలురైతులు రైతు భరోసా పథకానికి అర్హులు అవుతారన్నారు. ఈ సి సి ఆర్ సి కార్డులు ఉపయోగించి పంట మీద రైతులురుణాలు కూడా తీసుకోవచ్చని , పంట నష్ట పరిహారం కూడా వర్తిస్తుందని తెలియచేశారు. రైతు భరోసా కేంద్రాల వద్ద ఎరువులు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు తీసుకోవచ్చని చెప్పారు.కంది విత్తనాలు రైతు భరోసా కేంద్రాలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులందరూ ఆర్ బి కె దగ్గర నుండి తీసుకుని వరిగట్లమీద వేయాలని చేలల్లో గట్ల వెంబడి కంది నాటితే వరికి హాని కల్గించే శత్రు పురుగులైన ఆకుముడత, కాండం తొలుచు పురుగులు, సుడిదోమను నివారించవచ్చని, రైతుకు మిత్రులైన సాలీడు, తూనీగ, అక్షింతల పురుగులు కంది మొక్కలపై నివాసం ఉంటాయని ,ఇవి శత్రు పురుగులను నాశనం చేసి పంటను రక్షించేందుకు ఉపయోగపడతాయని,వరికి తీవ్ర నష్టం కలిగించే అగ్గితెగులు, పొడతెగులు, ఆకుముడత ఎండు తెగుళ్లకు కారణమైన సిద్ద బీజాలు (వ్యాధి కారకాలు) ఒక చోట నుంచి మరోచోటకు గాలి ద్వారా వ్యాప్తి చెందకుండా కంది నిరోధిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం ఇ - పంట నమోదు జియోకో ఆర్డినేట్స్ ఆధారంగా నమోదు చేయడం జరుగుతుందని రైతులు అందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పోల ఈశ్వర నారాయణ, సభ్యులు ,గ్రామవ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

తమ దృష్టికి వచ్చిన విద్యుత్ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం

- విద్యుత్ సమస్యల పరిష్కార వేదికకు హాజరైన చైర్ పర్సన్, జిల్లా రిటైర్డ్ న్యాయమూర్తి బి.సత్యనారాయణ

విశాలాంధ్ర, శృంగవరపుకోట : తమ దృష్టికి తీసుకువచ్చిన విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని చైర్ పర్సన్, రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి బి.సత్యనారాయణ వెల్లడించారు. విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని చైర్ పర్సన్, జిల్లా రిటైర్డ్ న్యాయమూర్తి అధ్యక్షతన ఎస్.కోటలోని విద్యుత్ శాఖ ఏడీఈ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ తో పాటుగా సభ్యులు (ఆర్థిక) ఎస్.హరిబాబు, స్వతంత్ర సభ్యులు డాక్టర్ రాయసం సురేంద్ర కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ సమస్యల్లో ముఖ్యమైన బిల్లింగ్ లో లోపాలు, విద్యుత్ తీగలు (కేబుల్స్ మరమ్మత్తులు, ట్రాన్స్ఫార్మర్ లో మరమ్మత్తులు, మీటర్లు కాలిపోవుట, విద్యుత్ ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, విద్యుత్ మీటర్ల లోపాలు, కొత్త విద్యుత్ సర్వీసులు, అదనపులోడు మంజూరు, యజమాని పేరు, కేటగిరి, ఇతర మార్పిడి అంశాలు, విద్యుత్ వినియోగదారుల బిల్లుల్లో లోపాలు సరి చేయుట, బిల్లుల చెల్లింపు, విద్యుత్ సరి చేయుట సరఫరా పునరుద్ధరణ కారణమైన అంశాలతో పాటు సాధారణ విద్యుత్ సరఫరా నిలిపివేత (గ్రిడ్ ఆదేశాలకు లోబడి) మినహా ఏ సమస్యలైనను ఈ న్యాయస్థానం నందు పరిష్కరించబడు తుందని స్పష్టం చేశారు. అలాగే ఫిర్యాదును తెలుగులో లేదా ఆంగ్లంలో గాని సమర్పించవలెనని తెలిపారు. అలాగే వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కొరకు పోస్ట్ ద్వారా గాని, ఆన్లైన్ ద్వారా గాని సిజిఆర్ఎఫ్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫోరంలో ఫిర్యాదు చేయడానికి ఏ విధమైన ఫీజు గాని, లాయర్ ఖర్చులు గాని ఉండవని వెల్లడించారు. ఇక ఫోరంలో అధికారులు ఫిర్యాదును రిజిస్టర్ చేసి సంబంధిత అధికారులు సంజాయిషీ కోరవచ్చన్నారు. తదుపరి తుది తీర్పు నిబంధనలకు అనుగుణంగా ఇవ్వబడుతుందని స్పష్టం చేశారు. వినియోగదారులు వ్యక్తిగత విచారణ కోరినట్లయితే న్యాయస్థానం వారు వినియోగదారుల్ని మరియు సంబంధిత విద్యుత్ అధికారులను పిలిపించి విచారణ జరిపెదరన్నారు. అవసరమైన ఎడల క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి న్యాయ న్యాయాలను నిర్ణయించెదరని, ఇంకా న్యాయస్థానం వారు ఫిర్యాదు విచారణ వీడియో సమావేశం ద్వారా త్వరగా పరిష్కార చర్యలు తీసుకుంటామని చైర్ పర్సన్, రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి వివరించారు. కాగా ఈ కార్యక్రమంలో ఐదు మండలాల జూనియర్ ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు. వచ్చిన వినతులను పరిష్కార వేదిక సభ్యులు పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు.

సంప్రదాయం - గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-పార్వతీపురం : శ్రీకాకుళం జిల్లా కళ్లేపల్లిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంప్రదాయం - గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ స్వాతి సోమనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. కూచిపూడి నృత్యం శిక్షణ ఇచ్చేందుకు ఇక్కడ భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆసక్తి ఉన్న అభ్యర్థులు 9440681083, 7731909837 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.